## శిథిలావస్థ ఇండ్లపై జాగ్రత్త చర్యలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య..మందమర్రి, ఆగస్టు 18:** భారీ వర్షాల కారణంగా ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర కార్మిక గనుల ఉపాధి శిక్షణ, జియోలాజి ఫ్యాక్టరీస్ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు. మున్సిపల్ కమిషనర్ గారి సూచనలతో పట్టణంలోని 2వ వార్డ్‌లో శిథిలావస్థ ఇండ్లను గుర్తించడం, వాటి యజమానులకు తగిన జాగ్రత్తలు సూచించడం జరిగింది. ఈ చర్యల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2వ వార్డు యూత్ కాంగ్రెస్ నాయకుడు డి. రాజేష్ గారు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పాత, బలహీనమైన ఇండ్లు కూలిపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అందుకే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ అధికారులు ప్రజలను తమ ఇళ్ల భద్రతా పరిస్థితులను పరిశీలించుకోవాలని, అవసరమైతే తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని హెచ్చరించారు.

## రెండో వార్డులో కృష్ణాష్టమి వేడుకలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య..మందమర్రి, ఆగస్టు 18:** ఆదివారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా మందమర్రి పట్టణంలోని 2వ వార్డు శ్రీ రామాలయం యువత ప్రత్యేకంగా ఈ వేడుకలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వేడుకల్లో భాగంగా భజనలు, సత్సంగాలు, కృష్ణ లీలలు, గోపికల ఆటలు, మకరంద నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అలాగే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "జన్మాష్టమి పర్వదినం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం, సత్సంగం అందించే పవిత్ర దినం. అందరూ కుటుంబ సమేతంగా వచ్చి వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణ ఆశీస్సులు పొందాలని మా మనవి" అని తెలిపారు.

## పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫైర్

### "బీజేపీకి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదు"

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 18:**



పెద్దపెల్లి. తెలంగాణలో కొనసాగుతున్న యూరియా ఎరువుల కొరతపై పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కేంద్రం మాత్రం నిశ్చలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ విధానాల వైఫల్యం వల్లే ఈ రోజు దేశంలో ఎరువుల కొరత ఏర్పడిందని విమర్శించిన ఆయన, "తెలంగాణ ఎంపీల్లో 50 శాతం బీజేపీ ఎంపీలు ఉన్నారు, వారు రాష్ట్రానికి 50 శాతం ఎరువులు సాధించాలి. యూరియా కొరత పాపం బీజేపీదే" అని స్పష్టం చేశారు. తెలంగాణకు కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తున్నారని ఆరోపించిన ఆయన, రైతాంగానికి న్యాయం చేయాలని, న్యాయంగా కేటాయించిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ విషయంలో కేంద్రం ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోందని గుర్తు చేసిన గడ్డం వంశీకృష్ణ, "పెద్దపెల్లి ఎంపీగా ఉన్నప్పుడు వివేక్ వెంకటస్వామి 10 వేల కోట్ల రుణమాఫీ చేసి ఆర్ఎఫ్‌సిఎల్‌కు ప్రాణం పోశారు. కానీ నేటి బీజేపీ మాత్రం నిర్లక్ష్యం చేస్తోంది" అన్నారు. అలాగే ప్రధాని మోడీ హామీ ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టులు ఎన్ని విజయవంతం అయ్యాయి? అనే ప్రశ్నను లేవనెత్తిన ఆయన, కేంద్రం ఖాళీ మాటలు కాకుండా రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## వర్షపు నీటితో ఇబ్బందులు .. డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలంటూ వినతి

**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 28:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డ్ సబ్‌స్టేషన్ నుండి వెళ్లే రహదారిపై వర్షపు నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలువురి ఇండ్లలో నీరు చేరి ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఈ పరిస్థితుల్లో సబ్‌స్టేషన్ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరిగింది. మున్సిపల్ పాలకవర్గం ఉన్నప్పటికీ డ్రైనేజ్ కాలువలు, రోడ్ల సమస్యలు పరిష్కరిం చలేదని స్థానికులు మండి పడుతున్నారు. "మా మున్సి పాలిటీ పై దయచూపి, మా స్టర్ ప్లాన్ ద్వారా డ్రైనేజ్ మార్పులు చేపట్టాలి" అని మాజీ కౌన్సిలర్ సంపత్ గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామి గారిని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 18:** మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మడిపల్లి వెంకటేశ్వర గౌడ్ పాల్గొని ప్రసంగిస్తూ "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వకారణం. ఆయన 1650లో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, కిలాస్పూర్ గ్రామంలో జన్మించారు. రాజ్యాధికారాన్ని సాధారణ ప్రజలు ఊహించలేని కాలంలో ఆయన గోల్కొండ రాజ్యాన్ని ఏలిన తొలి బహుజన మహారాజుగా చరిత్రలో నిలిచారు. కేవలం 12 మందితో ప్రారంభించిన సైన్యాన్ని 12 వేలమందికి పెంచి, మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహావీరుడు" అని గుర్తు చేశారు.

అలాగే వారు తెలిపారు:

"ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. బీసీ కార్పొరేషన్ చైర్మన్ మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గౌడ సోదరులు పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవాలని" పిలుపునిచ్చారు.

ఈ వేడుకల్లో వడ్లకొండ కనకయ్య గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, పోతునూరి ప్రభాకర్ గౌడ్, బండి శంకర్ గౌడ్, కత్తి నరసయ్య గౌడ్, నోముల వెంకన్న గౌడ్, దూలం రవి గౌడ్, వడ్లకొండ రంజిత్ గౌడ్, నోముల పోచ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గుడిసెల శంకరయ్య, పంజాల రా జయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జగదీష్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా స్థానిక గౌడ సోదరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

## మంత్రివర్యుల ఆదేశాల మేరకు వర్ష సహాయక చర్యలు



**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య.ఆగస్టు 18:** మందమర్రి పట్టణంలోని 19వ వార్డు విద్యానగర్, చెట్లపూర్ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు ఇండ్లలోకి చొరబడి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువులు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబాలు కష్టాల్లో ఉన్న విషయం తెలిసిన వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి, శిక్షణ, జియాలజి శాఖ మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి గారి ఆదేశాల మేరకు బాధితులకు సహాయం అందించారు. ఈ క్రమంలో కమటం మమతా తిరుపతి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అంతేకాకుండా, స్థానిక ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు చొరబడుతున్న విషయాన్ని మున్సిపల్ కమిషనర్ గారికి తెలియజేయగా, ఆయన తక్షణమే స్పందించి జెసిబిను పంపించి పక్కన ఉన్న కాలువను తీసేలా చర్యలు చేపట్టారు. దీంతో వర్షపు నీరు మరింతగా ఇండ్లలోకి రాకుండా సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, మందమర్రి మండల వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి యాదవ్ అన్నగారు మున్సిపల్ కమిషనర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగాపల్లి రాజేష్, మాస్ సమ్మయ్య, నీరటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల జిల్లా వరద ముంచెత్తింది





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు, 18:** కేంద్రాన్ని మరోసారి వరద ముంచెత్తింది. ఈరోజు (ఆగస్టు 18) ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని సూర్య నగర్, హమాలివాడ, తిలక్‌నగర్, బృందావన కాలనీ, సున్నం బట్టి వాడలోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో జనజీవనం అతలాకుతలం అయ్యింది. రోడ్లపైకి నీరు చేరడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. పట్టణానికి ఆనుకుని ఉన్న రాళ్లవాగు, తోళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అధికారులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, "అవసరం అయితే తప్ప బయటకు రావొద్దు" అని హెచ్చరికలు జారీ చేశారు. ఇక లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. వరద ముప్పు దృష్ట్యా పలు ప్రాంతాల్లో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి..

## గణేష్ ఉత్సవ్ -పిస్ మీటింగ్ , కో ఆర్డినేషన్ మీటింగ్ విజయవంతం

### పోలీస్ సిఐ విజయ్ కుమార్







**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18) :** షాద్ నగర్ పట్టణంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు మరియు కుల సంఘాలకు అన్ని మతస్తులకు సమాచారం కోసం ఈనెల లో జరగబోయే గణేష్ హిందువుల పండుగ ఉత్సవాలు మరియు ముస్లింల మీలదున్ నబీ పండుగ రెండు పండుగలు ఒకేసారి రావడంతో ఫీస్ కమిటీ సమావేశం షాద్ నగర్ పోలీస్ వారి ఆధ్వర్యంలో పీస్ మీటింగ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏసీబీ ఎస్. లక్ష్మీనారాయణ సిఐ విజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ సునీత ఉత్సవ కమిటీ అధ్యక్షులు అందె బాబయ్య విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బండారు రమేష్ మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మహేందర్ రెడ్డి సయ్యద్ మసూద్, జామి, ఫైర్ ఆఫీసర్, ఎలక్ట్రిసిటీ ఏడి మున్సిపల్ సెక్రెటరీ అధికారులు పాల్గొన్నారు. షాద్ నగర్ పట్టణంలోని పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు అన్ని మతాల పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ఏసిపీ ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు మరియు మీలదున్ నబి పండుగ సందర్భంగా అన్ని మతాలవారు అన్ని కులాలు కలిసిమెలిసి పండుగ నిర్వహించుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు మండపాలలో ఆన్లైన్లో పర్మిషన్ తీసుకోవాలి అలాగే ఎలక్ట్రిసిటీ పర్మిషన్ తోపాటు అన్ని అనుమతులు మరియు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు చిన్న విగ్రహాలు తీసుకోని ఘనంగా పూజలు నిర్వహించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని అన్నారు. నిమజ్జనంరోజు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు పై నిఘా ఉంచి గణేష్ మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పోలీస్ సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశాము అందులో సమాచారాన్ని ఉంచుతామని అన్నారు. గత సంవత్సరం 434 వినాయకులు నిర్వహించారని తెలిపారు. ఈ సంవత్సరం ఎన్ని వినాయకులు నిర్వహిస్తున్న విషయాలను గ్రూపులో మరియు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే షాద్ నగర్ పట్టణంలో మూడు చెరువులు గుర్తించామని ఒకటి బొబ్బిలి చెరువు రెండు దూసకల్ 3 బుచ్చి గూడా చెరువు లో అన్ని వసతులు ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను సూచించామని అన్నారు.

హరి భూషణ్ పటేల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ... అన్ని మతాలవారు అన్ని కులాల వారు పెద్దలు యువకులు అందరూ సహకరించాలని తెలియజేస్తూ బొబ్బిలి చెరువులో దారి కొద్దిగా ఇబ్బంది ఉన్నందున సరిచేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. శాంతి ప్రేమ స్నేహభావం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. ఎంఐఎం గౌస్ మాట్లాడుతూ.. హిందూ ముస్లింలు అన్ని పండుగలు కలిసిమెలిసి చేస్తున్నాము అలాగే చేసుకుందాము అని అన్నారు.

అంచా రాములు మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలు షాద్ నగర్ పట్టణానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా యువత పనిచేయాలని అన్నారు. షాద్ నగర్ పట్టణ సీనియర్ నాయకుడు జామి మాట్లాడుతూ.. ప్రశాంతమైన వాతావరణం కల్పించి హిందువులు ముస్లింలు కలిసి ఆనందంగా పండగలు చేసుకుందామని యువతకు పిలుపునిచ్చారు.. భారతదేశంలో అన్ని మతాలు వారు అన్ని పండుగలు కలిసి మెలిసి చేసుకుంటున్నాము ఇలాంటి వాతావరణం ఏ దేశం లో లేదు అని అన్నారు. గణేష్ ఉత్సవాలు మీదున్న నబీ పండుగ ఒకటి తర్వాత ఒకటి ఉన్నందున అందరం శాంతి యుతంగా జరుపు కోవాలనియువతకు సూచనలు ఇచ్చారు. నాగిల్ల గోపాల్ గుప్తా మాట్లాడుతూ... గణేష్ మండపాలలో విద్యుత్తు వైర్లతో చాలా అపాయం ఉంటుంది జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు మున్సిపల్ అధికారులు వర్షాలకారణంగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏసిపి విద్యుత్ అధికారులకు గట్టిగా చెప్పాలని కోరారు.

అందే బాబయ్య మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ కు గణేష్ ఉత్సవాల పండుగ సందర్భంగా బాధ్యతలు ఎక్కువగా ఉంటాయని అలాగే విద్యుత్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి వర్షాలు ఉన్నందున మరొక మీటింగ్ పెట్టుకుందాం ఎలాంటి వాంఛనీయ సంఘటనలు లేకుండా జరుపాలి, సంవత్సరంలో గణేష్ పండుగ మొదటిది ఈ పండుగ ప్రశాంతంగా జరిగితే ప్రతి పండుగ ప్రశాంతంగా జరుగుతావని అన్నారు. ముఖ్యంగా గణేష్ మండపాలలో భక్తి పాటలు నిర్వహించాలి అన్నారు.

బండార్ రమేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.. షాద్ నగర్ అంటేనే శాంతికి మరో పేరు ఉన్నదని అన్నారు గణేష్ ఉత్సవాలు ఈనెల 27న పండగ నిర్వహించుకుని వచ్చే నెల ఆరవ తేదీ నిమజ్జనం నిర్వహించుకోవాలని తెలిపారు 7 తేదీ మంచి రోజు లేనందున 6 తేదీ నిర్వహించుకోవాలని తెలిపారు.

ఆర్టీవో మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల్లో నిమజ్జనంలో పాల్గొని వాహనాలకు డాక్యుమెంట్స్ ఫిట్నెస్ ఉండాలని తెలిపారు మద్యం సేవించిన వారికి వెహికల్స్ ఇవ్వకూడదని గణేష్ నిర్వాహకులకు తెలిపారు..

ఫైర్ స్టేషన్ అధికారి పి జగన్ మాట్లాడుతూ.. గణేష్ మండపాలకు తడకలు వాడరాదని తెలిపారు. విద్యుత్ కోసం ఎన్ సి పి ఉపయోగించుకోవాలి ప్రతి మండపంలో రెండు డ్రమ్ముల వాటర్ ఉంచాలి. పొగ త్రాగే వ్యక్తులను దగ్గరికి రానీయకూడదని అన్నారు. గ్రామాలలో టపాసులు కాల్చేవారు దగ్గరలో పశువుల మేత కోసం వాడే గడ్డి మరియు గుడిసెలు ఉన్న ప్రదేశాలలో టపాసులు వాడ రాదని, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర సమ యంలో 87 12699462-మరియు 8712699463 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. విద్యుత్ అధికారి సత్యనారాయణ ఎడి మాట్లాడుతూ.. బొబ్బిలి చెరువులో విద్యుత్ సమస్య సరి చేశాము వర్షంతో షాక్ సర్క్యూట్ వల్ల ఇబ్బందులు వస్తుంటాయి మా అనుమతులు మా సమాచారం తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే 8712470170-71 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

చెట్ల వెంకటేష్ మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడో ఒకసారి కొన్ని ఇబ్బందులతో గొడవలు వచ్చాయి గత 25 సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటున్నారని అధికారులను అభినందించారు. అలాగే పోలీసువారికి కొన్ని సూచనలు తెలిపారు.

ఫరూక్నగర్ కానుగు అనంతయ్య మాట్లాడుతూ.. ఫరక్ నగర్ హై స్కూల్ దగ్గర రోడ్డు పనులు జరుగుతున్నాయి వినాయక చవితి వరకు పూర్తి చేయాలని కోరారు.

అధికారుల సూచనలతో కుల సంఘాలు మత సంఘాలు యువకులు, శ్రద్ధతో ఫీస్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది.

## దివ్యాంగుల ఉసురు పోసుకోవద్దు

- ఎమ్మెస్ పి చెక్కరాజు, కొండ్రు శంకరయ్య
- దివ్యాంగుల సభకు వందలాది మంది తరలింపు
- పెన్షన్ పెంచే వరకు పోరాటం
- ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు



యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 18):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల ఉసురుపోసుకోవద్దని ఎం ఎస్ పి మండల్ నాయకులు చెక్క రాజు, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కొండ్రు శంకరయ్య అన్నారు. సోమవారం యాచారం వికలాంగుల సభకి చింతపట్ల గ్రామము నుండి వందలాదిమంది వికలాంగులు, వితంతువులు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ పెంచే వరకు ఎమ్మార్పీఎస్ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. హైదరాబాదులో సెప్టెంబర్ 9న జరిగే బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజశేఖర్, ఎం ఎస్ పి గ్రామ అధ్యక్షుడు జోగుసత్యం, జోగు మహేష్, మస్కు దేవేందర్, మస్క్ బన్నీ, కందుకూర్ కుమార్, మస్క్ శేఖర్, మచ్చ శ్రీను, కుంటిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాగులో చిక్కుకున్న నలుగురిని తాళ్ల సాయంతో రక్షించిన స్థానికులు





మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాత సూర్య,ఆగష్టు., 18:

కాసిపేట మండలంలోని బుగ్గ చెరువు వాగులో ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. చేపల వేటకు వెళ్లిన నలుగురు యువకులు వాగులో ఉధృతికి చిక్కుకుని ప్రాణాపాయం నుంచి బయటపడలేక ఆర్తనాదాలు చేస్తూ సహాయం కోసం అరిచారు.ఈ సమయంలో అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పందించి తాళ్ల సాయంతో ఆ నలుగురిని సురక్షితంగా బయటకు తీశారు. సాహసోపేతంగా చేసిన ఈ రక్షణ చర్యను చూసిన ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన వారు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించగా, ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రజలు మాత్రం ఈ తరహా ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో వాగులు, చెరువులు, కాల్వలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

## గురు నానక్ విద్య సంస్థలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, వ్యతిరేక అవగాహన కార్యక్రమం



ఇబ్రహీంపట్నం-నేటి ప్రభాత సూర్య,ఇంచార్జ్ (ఆగస్టు 18)



ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్య సంస్థలలో యువతలో మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదకద్రవ్య నిరోధక శాఖ (యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టి జి ఎన్ ఏబి) నుండి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. సీతారాం ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ప్రేరేపిస్తూ విలువైన సందేశాన్ని అందించారు. ఆయనతో పాటు డీఎస్పీ శ్రీ సైదులు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు హాజరై, తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.
ప్రధాన అతిథి శ్రీ పి. సీతారాం యువతలో మాదకద్రవ్యాల ప్రభావాన్ని వివరించి, దీనిని ఎదుర్కొనడానికి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ప్రోత్సాహాన్ని అందించాలన్నదే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అలాగే ఎవ్వరైనా అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులను సమాచారం ఇవ్వాలన్నారు.
ఈ సందర్భంగా డీఎస్పీ ఇన్స్పెక్టర్లు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి నిజజీవిత ఘటనల ఆధారంగా జాగ్రత్తలు, నివారణా చిట్కాలను వివరించారు. విద్యార్థులలో స్ఫూర్తిని నింపేలా ఈ కార్యక్రమం సాగింది.
ఈ సందర్భంగా గురునానక్ విద్య సంస్థల యాజమాన్యం నిర్వహణ సిబ్బంది తమ విలువైన సమయాన్ని కేటాయించి, విద్యార్థులకు అవగాహనా కల్పించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.
గురునానక్ సంస్థలు తమ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మాదకద్రవ్య రహిత ఆరోగ్యవంతమైన వాతావరణం కోసం నిరంతరంగా కృషి చేస్తాయని తెలియ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకట రావు, డైరెక్టర్లు డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, డాక్టర్ ఎస్ పి యాదవ్, డాక్టర్ పి పార్ధసారదే, డాక్టర్ భాస్కర్, కో ఆర్డినేటర్ శ్రీమతి త్రిపురసుందరి ఇతర విభాగ అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ దేవరకొండ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు.**



దేవరకొండ- నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 18)

ఆగస్టు 20నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం లో జరగనున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ దేవరకొండ పట్టణ ఏరియా శాఖ కార్యదర్శుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలేనని ఆయన స్పష్టం చేశారు.వందేళ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సిపిఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగు తాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందాయన్నారు.ఇప్పటికీ నియంతృత్వ పోకడలు, అవినీతి మితిమీరిందని అన్నారు. ధరలను నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా విఫలమైందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల అర్హుల లిస్టులో పేరు ఉన్నప్పటికీ సొంత స్థలం లేకపోవడంతో అనర్హులుగా మారుతున్న నిరుపేదలు వారికి పార్టీలకతీతంగా ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వలన అసంపూర్తిగా గుంతలమయంగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలని, సంవత్సరాలు గడుస్తున్నా శిలాఫలకాలకే పరిమితమైన రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని పట్టణంలో ప్రధాన సమస్య మారతున్న కోతుల బెడదను నివారించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయాలని ఆయన ఆన్నారు.
ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు, నీలా వెంకటయ్య,పట్టణ సహాయ కార్యదర్శులు, ఏరియా శాఖ కార్యదర్శులు తోటపల్లి నగేష్, జూలూరి జ్యోతిబసు,లింగంపల్లి వెంకటయ్య, అలమోని మల్లయ్య,ఏషామోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

- **పాపన్నగౌడ్ ఆశయసాధననకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**
- **ఈ సి శేఖర్ గౌడ్ మామ**



ఇబ్రహీంపట్నం -నేటి ప్రభాత సూర్య,జోన్ఇంచార్జ్ (ఆగస్టు 18)

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం , సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి వేడుకలు స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం కట్టపైన సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడసంఘం నాయకులుశ్రీశై లంగౌడ్, నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం కట్టపైన ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన
ఇబ్రహీంపట్నం నియోజకవర్గగౌడ జాతి ముద్దు బిడ్డలు ఈసి శేఖర్ గౌ డ్, పల్లె గోపాల్ గౌడ్ నాయకులు. ఈ సందర్భంగా ఈ.సి శేఖర్ గౌడ్ మామ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మిక గౌడ జాతి కోసం ఎంతో పోరాటంచేసిన గొప్ప పోరాటయోధుడు సర్వాయి పాపన్న అన్నారు. బహుజన జాతుల పేద ప్రజలకోసం అనాడు దొరల గడీలు కూలగొట్టి పెద ప్రజలకు న్యాయం చేసిన గొప్ప దీరుడని ఆయన శౌర్య, పరాక్రమాలను కొనియాడారు. నిజాం సర్కార్‌తో పోరాటంచేసి గోల్కొండ, భువనగిరి కోటలను తన కైవసం చేసుకున్న గొప్ప వీరుడని, తెలంగాణ రాష్ట్రంలో మరోవీర శివాజీ లాగా పేరు తెచ్చుకున్న గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేసి ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది రాములుగౌడ్, కావాలి బుగ్గ రాములు ముదిరాజ్,గౌడ సంఘం నాయకులు సురివి శేఖర్ గౌడ్, గౌని బాలరాజుగౌడ్ ,మాధగోని జంగయ్యగౌడ్, నర్సింగ్ ప్రకాశ్ గౌడ్, బోయ పల్లి సుధాకర్ గౌడ్, రమేష్ గౌడ్, దుసరి బాల శివుడు గౌడ్, కొత్త పల్లి సాయి గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం పె ద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ పర్యటన

- **ఇందిరమ్మ ఇండ్లు పరిశీలన**
- **లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి**
- **ఎంపీడీవో కే రాధ రాణి**



యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 18):

యాచారంలో పలు గ్రామాలలో చౌదర్పల్లి, నజ్దీ క్ సింగారం, కొత్తపల్లి, తక్కల్లపల్లి తండా, యాచారం గ్రామాలలో అకస్మాత్తుగా హౌసింగ్ ఏఈ శిరీష, యాచారం ఎంపీడీవో కే రాధా రాణి పర్యటించారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లను ఈ స్థాయిలో ఉన్నాయని పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణం చేపట్టిన వెంటనే ఇందిరమ్మ బిల్లులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. బ్యాంకు అకౌంట్ , అమౌంట్ సమస్యలు ఉన్నాయని అధికారుల దృష్టికి లబ్ధిదారులు తెచ్చారు. ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామ సెక్రెటరీ వెంటనే తెలియజేయాలని అవగాహన కల్పించారు. బేస్మెంట్ లెవెల్, సజ్జ లేవల్, రూపులేవల్, ఇండ్ల ఫోటోలను కంప్యూటర్‌లో ఎక్కించారు. ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జాబ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీలు వేణు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## వర్షాలకు చెరువుల మారిన రోడ్డు

- **వాహనాదారులకు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు**
- **తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**
- **సిపిఎం శాఖ కార్యదర్శి మడ్డి సురేష్**
- **నీటి సమస్యను పరిష్కరించాలని పెరుమండ్ల అంజయ్య డిమాండ్**





యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 18):

మండల పరిధిలో కురుమిద్ద గ్రామంలో రోడ్డుపైన గుంతలు ఉండడంతో వర్షాలకు చెరువు లాగా రోడ్లు మారాయి. అధికారులు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి, వెంటనే గుంతలను పూడ్చాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. సోమవారం కురుమిద్ద గ్రామాన్ని సిపిఎం నాయకుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని 5,7 వార్డులలో సుమారు మూడు నెలలుగా త్రాగునీరు రాక, గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నీటి సమస్య వెంటనే మిషన్ భగీరథ అధికారులు పరిష్కరించాలని కోరారు. గతంలో శాఖ కార్యదర్శిగా పి పౌలు అనారోగ్యంతో పార్టీ బాధ్యతలు చేయలేకపోతున్నాను. పై కమిటీకి తెలిపారు. గ్రామ శాఖ నిర్వహించి, యువ నాయకుడు మడ్డి సురేష్ ను సిపిఎం శాఖా కార్యదర్శులు ఎన్నుకున్నారు. ప్రజా సమస్యలపై, ఫార్మా రైతులకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పౌలు, గోవర్ధన్, సంజీవ, సావిత్రి, మల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో గణేష్ ఉత్సవ ఫీస్-కోఆర్డినేషన్ మీటింగ్ విజయవంతం




షాద్‌నగర్ పట్టణంలో గణేష్ ఉత్సవాలు, ముస్లింల, పినాతుల్ నబి పండుగలు ఒకేసారి జరగనున్న నేపథ్యంలో శాంతి భద్రతలు, సమన్వయంపై ఫీస్ కమిటీ సమావేశం పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఏసిపి ఎస్. లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సునీత, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అందే బాబయ్య, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బండారు రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, నాగిళ్ళ గోపాల్ గుప్త, మహేందర్ రెడ్డి, జామి, సయ్యద్ మసూద్, ఫైర్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. ఏసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ: రెండు పండుగలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నది అందరి బాధ్యత.
గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్ పర్మిషన్లు తీసుకోవాలి.
చిన్న విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలి.
నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.
సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ:
గణేష్ ఉత్సవాల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేశామని తెలిపారు.
గత సంవత్సరం 434 గణేష్ మండపాలు ఏర్పాటు చేశారని, ఈసారి కూడా నమోదు ఆన్లైన్‌లో తప్పనిసరిగా చేయాలని అన్నారు.
నిమజ్జనానికి బొబ్బిలి చెరువు, దూసకల్ చెరువు, బుచ్చిగూడ చెరువు గుర్తించామన్నారు. నాయకులు చేసిన సూచనలు:
హరి భూషణ్ పటేల్ (బిజెపి) %-% బొబ్బిలి చెరువుకు వెళ్లే దారిని సరిచేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.
ఎంఐఎం నాయకుడు గౌస్ %-% హిందూ ముస్లింలు ఎల్లప్పుడూ కలిసి పండుగలు జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.
జామి (సీనియర్ నాయకుడు) – శాంతి, స్నేహం, సోదరభావం కాపాడాలని యువతకు పిలుపునిచ్చారు.
నాగిల్ల గోపాల్ గుప్తా – మండపాలలో విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.
ఫైర్ ఆఫీసర్ పి. జగన్ –మండపాల్లో తడకలు వాడరాదు, రెండు వాటర్ డ్రమ్ములు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు.
ఆర్టీవో – నిమజ్జన వాహనాలకు డాక్యుమెంట్లు, ఫిట్నెస్ తప్పనిసరి అని తెలిపారు.
అందే బాబయ్య (ఉత్సవ కమిటీ) మాట్లాడుతూ గణేష్ ఉత్సవం ప్రశాంతంగా జరిగితే, తరువాతి పండుగలు కూడా శాంతియుతంగా జరుగుతాయని అన్నారు.
మండపాలలో భక్తి గీతాలు వినిపించాలి అని సూచించారు.
బండారు రమేష్" (విశ్వహిందూ పరిషత్):
షాద్‌నగర్ శాంతికి నిలయమని, ఈనెల 27న గణేష్ చవితి జరుపుకుని, సెప్టెంబర్ 6న నిమజ్జనం నిర్వహించుకోవాలని తెలిపారు.
అధికారుల హెల్ప్‌లైన్ నంబర్లు కూడా ప్రకటించారు:
ఫైర్: 8712699462, 8712699463
విద్యుత్: 8712470170, 8712470171
చివరగా సమావేశంలో పాల్గొన్న కుల సంఘాలు, మత పెద్దలు, యువత అందరూ ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, పినాతుల్ నబి పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

అల్వాల దర్శన్ గౌడ్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ )

## ఘనంగా సోమన్న బోనాలు

**మాజీ ఎంపిటిసి అరవింద్ నాయక్**

యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 18):.

మండల పరిధిలో మంతన్ గౌరెల్లి లో శ్రీశ్రీ సోమన్న బోనాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నవ్విద్యం సమర్పించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని, దీపాలతో అలంకరించారు. నల్లవెల్లి ,కిషన్ పల్లి, మాల్, తమ్మడపల్లి గ్రామ ప్రజలు, పాడిపంటలతో, వ్యాపారులతో, సుఖశాంతులతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కోర్ర జ్యోతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కదారి యాదయ్య, మాల్ మాజీ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సప్పవత్ మధుకర్ నాయక్, కిషన్ నాయక్, సీతారాం, ఎస్ లింగం, ఎస్ రమేష్ నాయక్, జెసిబి జంగయ్య, జగదీష్, మహేందర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.prabhatasurya.com


## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18):** కేశంపేట్ మండలంలోని సంగెం గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "సర్దార్ పాపన్న గౌడ్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన త్యాగాలు, వీరసాహసాలు ఈ తరం యువతకు దిశా నిర్దేశం చేస్తాయి" అని పేర్కొన్నారు. అలాగే సమానత్వం, ఐక్యతతోనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని, పాపన్న గౌడ్ జీవితం గౌడ సమాజానికే కాకుండా మొత్తం తెలంగాణ ప్రజలకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన ఆచారం

**- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**- కేశంపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల మహోత్సవం**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18)** గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన ఆచారమని బోనాల సమర్పణ వల్ల గ్రామ దేవతలు శాంతించి అంటువ్యాధులు రాకుండా కాపాడుతారని మనందరి విశ్వాసమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల మహోత్సవం సందర్భంగా అమ్మవారికి బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, పోమల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,లింగందాన ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్తా,నాగిళ్ల వెంకటేష్,ప్రవీణ్ రెడ్డి,మురళి,సతీష్, నక్క గోపాల్,పిల్లి అమరేష్, బైకని శేఖర్, దశరథ్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ప్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి.**




**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18)** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఖానాపూర్ గేట్ దగ్గర రాజన్న ప్యా మిలీ రెస్టారెంట్ ప్రారంభో త్సవంలో ముఖ్యఅతిథులుగాపాల్గొన్న ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యం, ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే,మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్, రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాల పల్లి గురు నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా ప్యామిలీ రెస్టారెంట్ యజమానులు నీలశివరాజ్,గౌడ్.నాగరాజు కలిసి ముఖ్యఅతిథులను శాలువాతోఘనంగా సన్మానించారు. ఈకార్యక్ర మంలో జెనిగే వెంకటేష్ యాదవ్,కావాలి బుగ్గరాములుముదిరాజ్,ఎడ్మ నరేందర్ రెడ్డి, కావాలి శ్రీనివాస్ ముది రాజ్, మాధగోని జంగయ్య గౌడ్,దూసారి బాల శివుడు గౌడ్ నీల లింగంగౌడ్,లొంగరి యాదగిరి,పాలగుర్ల శేఖర్ గౌడ్, తాళ్ళశ్రీనివాస్ గౌ డ్, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా స్కూటీ బహుమతి



ముఖ్య అతిథి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన, మంత్రి లక్ష్మణ్



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ఇంచార్జ్ (ఆగస్టు 18):** షాద్ నగర్ సీనియర్ (ఆర్ఎస్ఎస్) విశ్వహిందూ పరిషత్ నాయకుడు, భారతీయ జనతా పార్టీ కరుడు గట్టిన నేత నందిగామ వెంకటేష్ కు గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగాస్కూటీబహుమతిగా అందజేశారు. విద్యార్థి దశ నుండి ఆర్ఎస్ఎస్ లో సేవలు అందిస్తూ, అనంతరం బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగి షాద్ నగర్ పట్టణంలో పార్టీకి గుర్తింపు తెచ్చిన నాయకుడిగా నందిగామ వెంకటేష్ నిలిచారు. గత కొంతకాలంగా జరిగిన బైక్ ప్రమాదంలో కాలు, చెయ్యి గాయాల కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆయన పరిస్థితిని గమనించిన పార్టీ నాయకుల సూచన మేరకు ఈ సహాయం అందించబడింది. నేడు రాజభవన్ సార్వత్రిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మరియు మంత్రి లక్ష్మణ్, కాలే యాదయ్య, మామిడి భీమిరెడ్డి (రెడ్ క్రాస్ హైదరాబాద్ చైర్మన్), శరత్ చంద్రబాబు తదితరుల సమక్షంలో గవర్నర్ స్కూటీని అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ వెంకటేష్ మాట్లాడుతూ "గవర్నర్, కలెక్టర్ గారి చేతుల మీదుగా రాజభవన్‌లో స్కూటీ అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. జీవితాంతం బీజేపీ, హిందూ ధర్మం కోసం పోరాటం చేస్తూ భక్తి, భజన కార్యక్రమాలను కొనసాగిస్తాను" అని తెలిపారు రెండు చక్రాల స్కూటీ కోసం సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదములు తెలిపారు.

## బుగ్గ దేవాలయం అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న వితరణ



**మంచిర్యాల జిల్లా, ఆగస్టు 18 (నేటి ప్రభాత సూర్య):** బెల్లంపల్లి కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.వో బాపిరెడ్డి దంపతులు అన్న వితరణలో పాల్గొన్నారు. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందడంతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ట్రస్ట్ చైర్మన్ మాసాడి శ్రీదేవి రాములు మాట్లాడుతూ "ఆకలితో ఉన్న జీవికి ఆహారం పెట్టడం కంటే గొప్ప ఆచారం మరొకటి లేదు. అన్నదానం మహాదానం. ఇది సనాతన ధర్మ సాంప్రదాయంలో ఒక ముఖ్యమైన భాగం. అన్నదానం అనేది మానవునికే కాకుండా అన్ని జీవరాశులను ఆవరిస్తుంది. పార్వతీదేవి అన్నపూర్ణేశ్వరి రూపంలో ప్రత్యక్షమై శివునికే అన్నం వడ్డించిందన్నది ఈ ధర్మానికి నిదర్శనం. ప్రతి సోమవారం దేవస్థానంలో అన్నదానం జరుగుతుంది. భవిష్యత్‌లో శుభసందర్భాల్లో అన్న వితరణ చేయదలచిన వారు చైర్మన్, ఆలయ ఈవో లేదా ట్రస్టు సభ్యులను సంప్రదించవచ్చు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.వో బాపిరెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్లు మురుకూరి బాలకృష్ణ, బాండ్లపల్లి గోపి, సుంకరి రాజేశం, కొండు మల్లేష్, సంపత్ రెడ్డి, కస్తూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ బహుజనుల ఆశాకిరణం: కలెక్టర్

**ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరణ**





**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ఆగష్టు. 18:** నస్పూర్ కలెక్టరేట్‌లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బహుజన ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని, సమాజ ఉప్లిఫ్మెంట్ కోసం కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. "ఆయన ఆశయాలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయి. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతే పాపన్న గౌడ్ లక్ష్యం. ఆ మార్గంలోనే అందరూ కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఇకపోతే, కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్, ప్రజల నుంచి అందిన దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలోని పలు మండలాల ప్రజలు తమ సమస్యలను ఈ కార్యక్రమంలోదరఖాస్తులరూపంలో సమర్పించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**సేవలను కొనియాడిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18):** బహుజన పోరాట వీరుడు, మొఘల్ పెత్తనాన్ని ఎదిరించి గోల్కొండ కోటను జయించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు షాద్ నగర్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పాపన్న గౌడ్ జాతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకం. గౌడ కులస్తుల కాటమయ్య వృత్తి రక్షణకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన కాటమయ్య రక్షణ కవచం పథకం గర్వ కారణం. కులవృత్తులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. గౌడన్నల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జె. గోవర్ధన్ గౌడ్, వన్నాడ ప్రకాష్ గౌడ్, అల్వాల దర్శన్ గౌడ్, గుండ్రాతి బాలరాజ్ గౌడ్, విఠల్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, ఆశన్న గౌడ్, యువజన సంఘం నాయకులు శ్రీకాంత్ గౌడ్, అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంట్లవెల్లి సుమన్, శ్రీకాంత్ రెడ్డి, అప్పారెడ్డిగూడెం దాసు, అశోక్, భీమారం శ్రీను, జాంగారి రవి, అన్నారం బాలు, దిలీప్ కుమార్, మంగ మధు, సీతారాం తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. బాబర్ అలీ ఖాన్, రఘునాయక్, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, అందె మోహన్, మురళీమోహన్ అప్పి, శ్రీశైలం గౌడ్ తదితరులు హాజరయ్యారు.

## పొల్కమ్మ తల్లి బోనాల మహోత్సవంలో మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 18)** ఇబ్రహీంపట్నం మండలం పొల్కంపల్లి గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా పొల్కమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో సోమవారం అమ్మవార్లను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి).

## యువత స్వశక్తితో ఎదగాలి

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 18)** యువత స్వశక్తితో ఎదిగి మరో 10 మందికి జీవనోపాధి కల్పించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో నూతనంగా శ్రీరామ స్టీల్ సిమెంట్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడరు. రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగ పరుచుకుని యువత ముందడుగు వేయాలన్నారు. అన్ని విధాలుగా వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగీ రేకులనాగభూషణం,జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్, ముచ్చర్ల యాదగిరి, కాసారం శ్రీనివాస్ కొండల్ యాదవ్, ఎలిమినేటి నరసింహ ఎండి జహంగీర్ మునుకుంట్ల శేఖర్ గౌడ్ ,శ్రీను,రవి, రామావత్ శ్రీనివాస్, సిమెంట్ షాప్ యజమాని ఆంబోతు శివ నాయ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చినుకు పడితే... చిత్తడే చిత్తడి



**నేటి ప్రభాత సూర్య(ఆగస్టు 18)** పోరుమామిళ్ల మేజర్, రంగసముద్రం గ్రామ పం చాయతీల లో గత రెండు సంవత్సరముల నుండి నత్త నడిచిన విదంగా రోడ్డు పనులు జగుతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు అధికారులు ఇష్టారాజ్యంగా ఎక్కడ పడితే అక్కడ గోతులు తీసి డ్రైనేజీ కాలువల నామరూపాలు లేకుండా త్రవ్వేశారు. దీంతో ఒక ప్రక్క వాహనాల ఎగురుతూ ఉంటే, మరొక ప్రక్క చిన్నపాటి చినుకులు పడినా వర్షపు నీళ్లు ఎటుపోయేందుకు దారిలేక రోడ్లు పైకి చేరి చిన్న చేరువులా మారి పోతుందని ఆయన మండిపడ్డారు. జలమయమైన రోడ్లల్లో ఎక్కడ ఏ గుం త ఉందో ఎవరికి ప్రాణాల మీద కు తెస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు.స్టేట్ బ్యాంకు దగ్గర, సాయిబాబా గుడి దగ్గర చెరువులా ఏర్పడింది. పాదచా రులు, వాహన దారులు పోవడానికి కష్టతరంగా ఉం దన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎన్ని కూటమిలు వచ్చినా ఏ మేజర్ పంచాయతీ ఐనా మన పోరు మామిళ్ల బాగుపడే రోజులు కనిపించే పరిస్థితి లేదన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే రోడ్డు కు మరమ్మతులు చేపట్టి బాగు చేయాలని కోరారు..

పోరుమామిళ్ల పట్టణంలో చినుకు పడితే చిత్తడే చిత్తడిగా మారిపోయి ప్రజలకు ప్రాణ సంక టంగా మారిందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఫణిరావు అన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు...

